www.dainamicnews.com

# డైనమిక్

ప్రజల కోసం - ప్రగతి కోసం

dianamicnews Tv
dianamicnews.epaper.com

తెలంగాణా- ఏపి | సంపుటి : 1 | సంచిక : 4 | పేజీలు : 4 | ఎడిటర్ : పరమేష్ | బుధవారం 15 అక్టోబర్ 2025 | వెల : 4/-



## మాది న్యాయబద్ధమైన కోరిక..

- 42% కోసం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో చారిత్రాత్మకం
- ప్రజల జీవితాలు బాగుపరచాలని చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు చేపట్టింది
- అడుగడుగున బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తూ వచ్చినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఎక్కడ వెనక్కు తగ్గలేదు
- పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరం
- పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించినప్పటికీ స్టే విధించారు
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్


## ఆ టీచర్ల నియామక పరీక్ష చెల్లదు

ఎగ్జామ్ మళ్లీ నిర్వహించాల్సిందే'

పరీక్ష కేవలం ఆంగ్లంలో మాత్రమే నిర్వహించడం చెల్లుబాటు కాదు

నోటిఫికేషన్‌లోని అంశాలను విస్మరించడం నిబంధనల ఉల్లంఘనే

స్పష్టం చేసిన సుప్రీంకోర్టు





**హైదరాబాద్**

తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు క్రాఫ్ట్ టీచర్ల నియామకం కోసం 2023లో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం మళ్లీ పోటీ పరీక్ష నిర్వహించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 2023 ఏప్రిల్ 5న జారీ చేసిన నోటిఫికేషన్ నెం.07/2023లో పోటీ పరీక్షను తెలుగు, ఆంగ్ల భాషల్లో నిర్వహిస్తామని పేర్కొని, ఆంగ్లంలో మాత్రమే నిర్వహించడాన్ని సుప్రీంకోర్టు తప్పు బట్టింది. అది నిబంధనల ఉల్లంఘన - మిగతా3లో



## కదులుతున్న బస్సులో మంటలు

- 12 మంది ప్రయాణికులు సజీవ దహనం..!
- కదులుతున్న బస్సులో మంటలు చెలరేగాయి
- కొద్ది నిమిషాల్లోనే బస్సంతా మంటలు వ్యాపించాయి.
- దాదాపు 20 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత, బస్సు వెనుక నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి



## సమాఖ్య వ్యవస్థకు ఏమైంది?

- ఈడీపై సుప్రీం మరోసారి సీరియస్
- "రాష్ట్ర పోలీసుల హక్కులను ఉల్లంఘించడం లేదా?
- మీకు అనుమానం వచ్చినప్పుడల్లా మీ సొంతంగా దర్యాప్తు చేస్తారా?
- ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేయడం లేదా?

## బీజేపీ తొలి జాబితా రెడీ




- అంతా ఊహించినట్లుగానే బీజేపీ 101 స్థానాల్లో పోటీకి సిద్ధమవుతోంది
- ఈ నేపథ్యంలోనే భారతీయ జనతా పార్టీ మంగళవారం (అక్టోబర్ 14) ఎన్నికలకు తన మొదటి జాబితాను విడుదల
- జాబితా ప్రకారం, నంద్ కిషోర్ యాదవ్‌కు నిరాశ ఎదురైంది
- ఈ జాబితాలో మొత్తం 71 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది కమలం పార్టీ

## అందుకు ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందే

- బీహార్ రాజకీయ పార్టీలకు ఈసీ ఆదేశం
- ఎన్నికల ప్రచార ప్రకటనలకు పార్టీలు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచన
- రాజకీయ ప్రచారాల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం కోసం ఈ చర్యలు




## సుప్రీం కోర్టు మెట్లెక్కిన సర్కార్




- జీవో నంబర్ 9పై రాష్ట్ర హైకోర్టు ఈ నెల 9న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం తెలిసిందే.
- రిజర్వేషన్లను 50 శాతం పరిమితికి లోబడి ఉండాలని రాజ్యాంగంలో ఎలాంటి నిబంధనలు లేవని స్పష్టం
- 50 శాతం పరిమితి అనేది కేవలం సుప్రీంకోర్టు మార్గదర్శకంగా మాత్రమే

**హైదరాబాద్**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల అంశం మళ్లీ సుప్రీంకోర్టుకు చేరింది. రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై రాష్ట్ర హైకోర్టు ఈ నెల 9న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం తెలిసిందే. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ, తెలంగాణ ప్రభుత్వం సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. తెలంగాణ ప్రభుత్వం పిటిషన్‌లో పేర్కొన్న ప్రకారం, రిజర్వేషన్లను 50 శాతం పరిమితికి లోబడి ఉండాలని రాజ్యాంగంలో ఎలాంటి నిబంధనలు లేవని స్పష్టం చేసింది. 50 శాతం పరిమితి అనేది కేవలం సుప్రీంకోర్టు మార్గదర్శకంగా మాత్రమే పేర్కొన్న విషయాన్ని స్పష్టం చేసింది. అయితే కొన్ని ప్రత్యేక సందర్భాల్లో - మిగతా3లో



## 15 మిలియన్ డాలర్ల పెట్టుబడి

- మోదీతో మాట్లాడిన పిచాయ్
- భారత్ నుంచి ఆసియా దేశాలకు సేవలు
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య ఢిల్లీలో ఒప్పందంపై సంతకాలు జరిగాయి
- గూగుల్ ఏఐ హబ్ వల్ల పెద్ద ఎత్తున క్లీన్ ఎనర్జీ మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి

## కాంగ్రెస్ పాలనలో కుప్పకూలుతున్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థ

- మూడు నెలలు నెగిటివ్ ద్రవ్యోల్బణం పాలన వైఫల్యానికి నిదర్శనం
- అనాలోచిత విధానాలు..., ఆర్థిక నిర్వహణలో రేవంత సర్కారు ఫెయిల్
- రాష్ట్రం తిరోగమనం వైపు పయనిస్తున్నదంటూ మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన
- తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రుణాత్మక ద్రవ్యోల్బణం మూడు సార్లు నమోదు కావడం ఇదే మొదటి సారి

## విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న డైనమిక్ దినపత్రికలో అన్ని మండలాల వారీగా విలేకరులు కావలెను.




డైనమిక్

CELL : 96523 03089




## కాంగ్రెస్ కూటమికి మజ్లిస్ షాక్

- గత ఎన్నికల్లో ఓట్లు చీల్చి హస్తం కూటమికి గట్టి ఝలక్ ఇచ్చిన మజ్లిస్
- ఎంఐఎం ప్రకటించిన 32 స్థానాలు మొత్తం 16 జిల్లాలకు చెందినవి
- ముఖ్యంగా ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న సీమాంచల్ ప్రాంతంపై ఆ పార్టీ ప్రధానంగా దృష్టి సారించింది

# విద్యార్థుల ప్రగతికి సిబ్బంది కృషి చేయాలి

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**డైనమిక్,సూర్యాపేట బ్యూరో** జిల్లాలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ మరియు సంక్షేమ వసతి విద్యాసంస్థల్లో చదివే ప్రతి విద్యార్థి పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో ప్రతి సబ్జెక్టులో కనీసం 70 శాతానికి పైగా మార్కులు సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. మంగళవారం సూర్యాపేట సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన సంక్షేమ, విద్యాశాఖ, కేజీబీవీ ప్రత్యేక అధికారులతో మాట్లాడారు.

**తనిఖీల్లో నిర్లక్ష్యం తగదు**

రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీ సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు జరిపినప్పుడు ఎవరైనా సిబ్బంది విధుల్లో లేకపోతే తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

సమయపాలన కచ్చితంగా పాటించాలని, సిబ్బంది హాజరు వివరాలు మరియు విద్యార్థుల హాజరు వివరాలు ప్రతిరోజూ నివేదిక రూపంలో సమర్పించాలని ఆదేశించారు.

**ఆహార నాణ్యతపై దృష్టి**

పాఠశాలలకు సరఫరా అవుతున్న గుడ్లు, పాలు, చికెన్, వంట సామాగ్రి సమయానికి చేరుతున్నాయా లేదా అన్నది అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

భోజనం నాణ్యతను పరిశీలించి, కాంట్రాక్టర్లు నిబంధనలకు అనుగుణంగా పని చేస్తున్నారో లేదో నిర్ధారించాలన్నారు.

ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి

ప్రతి విద్యార్థికి ఆర్‌బీఎస్‌కే వైద్యులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, హెల్త్ ప్రొఫైల్ కార్డులు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కేజీబీవీ లలో త్రాగునీరు, టాయిలెట్స్, ట్యాప్స్, సీలింగ్ ఫ్యాన్స్, లైట్స్ వంటి అవసరమైన సౌకర్యాల మరమ్మత్తులు తక్షణం చేపట్టాలని సూచించారు.

వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, పోషకాహార భోజనం అందించడంతో పాటు వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి మంచి ఫలితాలు సాధించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్టి, ఎస్సి, బీసీ, మైనార్టీ సంక్షేమ అధికారులు శంకర్, దయానంద రాణి, నరసింహారావు, శ్రీనివాస్ నాయక్, డీఈఓ అశోక్, జిసిడిఓ పూలన్, టిజీఈడబ్ల్యూఐసిడిఈ రమేష్, డిసిఓలు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు

**అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే ఉత్సవాలు**

**జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు**



**డైనమిక్,సూర్యాపేట బ్యూరో** విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నామని జిల్లా ఎస్పీ కె. నరసింహ తెలిపారు.

**అమరవీరుల త్యాగాలకు నివాళి**

ఎస్పీ నరసింహ తెలిపారు – సమాజ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. ఈ కార్యక్రమాల్లో యువత, విద్యార్థులు, ప్రజలు చురుకుగా పాల్గొని పోలీస్ సేవలకు గౌరవం తెలియజేయాలని పిలుపునిచ్చారు.

**పోలీస్ ఓపెన్ హౌజ్, రక్తదాన శిబిరాలు**

ఈ సందర్భంగా పోలీస్ విధులు, టెక్నాలజీ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించే పోలీస్ ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహించనున్నారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందించేందుకు రక్తదాన శిబిరాలు, అమరవీరుల కుటుంబాల సందర్శన, క్యాండిల్ ర్యాలీ, సైకిల్ ర్యాలీ వంటి కార్యక్రమాలు చేపడతామని ఎస్పీ గారు వివరించారు.

విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు

తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు. పోటీ అంశం: "డ్రగ్స్ నివారణలో పోలీసు పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు"

విద్యార్థులు గరిష్టంగా 500 వాక్యాల్లో వ్యాసం రాసి జెపిజి లేదా పీడీఎఫ్ ఫార్మాట్‌లో https://forms.gle/jaWLdt2yhNrMpe3eA ద్వారా సమర్పించవలసిందిగా సూచించారు. జిల్లా స్థాయిలో ఎంపిక చేసిన ఉత్తమ మూడు వ్యాసాలను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపి, విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. విజేతల వ్యాసాలను పోలీస్ అధికారిక సోషల్ మీడియా పేజీల్లో ప్రచురిస్తామని కూడా తెలిపారు.

లఘు చిత్రాలు, ఫోటోల పోటీలు

పోలీసు త్యాగాలు, విధుల్లో ప్రతిభను ప్రతిబింబించే షార్ట్ ఫిల్మ్, ఫోటోలు, ఆర్టికల్స్ పై పోటీలు కూడా నిర్వహిస్తున్నారు. ఆసక్తి గల వారు తమ షార్ట్ ఫిలిమ్స్, ఫోటోలు లేదా ఆర్టికల్స్‌ను అక్టోబర్ 23లోగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని ప్రజా సంబంధాల అధికారికి అందజేయాలని సూచించారు. వివరాలకు 7013923377ను సంప్రదించవచ్చని తెలిపారు.

**పోలీసు సిబ్బందికి ప్రత్యేక వ్యాసరచన పోటీలు**

పోలీసు సిబ్బందికీ రెండు విభాగాల్లో వ్యాసరచన పోటీలు ఉంటాయని ఎస్పీ నరసింహ తెలిపారు.

మొదటి విభాగం: హెూంగార్డ్ నుండి ఏఎస్‌ఐల వరకు %–% "పని ప్రదేశంలో లింగ వివక్షత"

రెండవ విభాగం: ఎస్సై మరియు పై స్థాయి అధికారులు %–% "నేలస్థాయి పోలీసు వ్యవస్థను బలోపేతం చేయడం" ఈ పోటీల ద్వారా పోలీసు సిబ్బందిలో సృజనాత్మకతను ప్రోత్సహించడమే లక్ష్యమని తెలిపారు.

పౌరులందరికీ పిలుపు

జిల్లాలోని ప్రజలు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని పోలీసు అమరవీరులకు నివాళులర్పించాలని ఎస్పీ కె. నరసింహ కోరారు. "పోలీసు అమరవీరులు మన గర్వకారణం వారి త్యాగాలను స్మరించడం మనందరి బాధ్యత" అని ఎస్పీ అన్నారు.

# కారంపూడిలో గ్యాస్ సిలిండర్ పేలుడు

## తూటిలో తప్పిన పెను ప్రమాదం

**అధికారుల నిర్లక్ష్యం – గ్యాస్ ఏజెన్సీల బాధ్యతారాహిత్యమే ప్రమాదానికి కారణం**

**డైనమిక్, కారం పూడి** కారంపూడి పట్టణంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకున్న గ్యాస్ సిలిండర్ పేలుడు సంఘటన స్థానికులను భయభ్రాంతులకు గురి చేసింది. ఒక చిన్న సిలిండర్ పేలడంతో పెద్ద ప్రమాదం తూటిలో తప్పినప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం, గ్యాస్ సరఫరాదారుల నిర్లక్ష్యమే ఈ సంఘటనకు మూలమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**నాగులేరి రోడ్ వద్ద ఘోర సంఘటన**

మండల కేంద్రంలోని కారంపూడి పట్టణంలో నాగులేరికి వెళ్లే రోడ్డుపై ఉన్న కన్నమదాసు విగ్రహం సమీపంలో గ్యాస్ వెల్డింగ్ షాపులో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రజల సమాచారం ప్రకారం, ఆ షాపులో గృహపాక గ్యాస్ సిలిండర్లను అక్రమంగా తెప్పించి వాహనాలకు, ఇనుము పనులకు వెల్డింగ్ కోసం వాడుతున్నట్లు తేలింది. మంగళవారం సాయంత్రం పని జరుగుతుండగా ఒక్కసారిగా సిలిండర్ పేలిపోయింది. అక్కడ పనిచేస్తున్న వ్యక్తి తీవ్రంగా గాయపడగా, స్థానికులు అతడిని తక్షణమే ఆస్పత్రికి తరలించారు.

**"ఒక్క సిలిండర్ మాత్రమే పేలకపోతే ఊహించని విధ్వంసం"**

షాపులో మరో ఐదు సిలిండర్లు ఉన్నట్లు సమాచారం. అదృష్టవశాత్తు వాటిలో ఒక్కదే పేలడంతో పెద్ద ప్రమాదం తప్పిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పేలుడు శబ్దం విన్న వెంటనే పరిసర ప్రాంత ప్రజలు భయంతో బయటకు పరుగులు తీశారు. "రోడ్డు పక్కన ఉన్న గ్యాస్ సిలిండర్ ఒక్కసారిగా ఎగిరిపడి మంటలు చెలరేగాయి, కాసేపు భయానక దృశ్యమే కనిపించింది" అని స్థానికులు వివరించారు.

**అక్రమంగా గ్యాస్ సిలిండర్ల వాడకం %–% అధికారులు మౌనం**

గ్యాస్ ఏజెన్సీల ద్వారా గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు బల్క్‌గా తెప్పించి, వాణిజ్య ఉపయోగాలకు వాడుతున్న గ్యాస్ వెల్డింగ్ యూనిట్లు మండలంలో విస్తరిస్తున్నాయి.

ఈ అక్రమ కార్యకలాపాలను చూసి కూడా సంబంధిత



విభాగాలు %–% సివిల్ సప్లైస్, రెవెన్యూ, పోలీస్ శాఖలు కళ్లుమూసుకుని ఉన్నాయని ప్రజలు మండిపడుతున్నారు.

"రోజూ ట్రక్కులు గ్యాస్ తెస్తున్నాయి, షాపుల్లో ఎవరూ లైసెన్స్ లేకుండా గ్యాస్ నిల్వ చేస్తున్నారు. అధికారులు ఒకసారి కూడా విచారణకు రావడం లేదు" అని స్థానిక వ్యాపారులు ఆరోపించారు.

గ్యాస్ ఏజెన్సీల నిర్లక్ష్యం %–% ప్రజల ప్రాణాలకు ప్రమాదం గ్యాస్ సరఫరా చేసే ఏజెన్సీలు కూడా తగిన భద్రతా నిబంధనలు పాటించడం లేదు. ఎవరైనా కావాలంటే వారికి సిలిండర్లు ఇవ్వడం, సర్టిఫికేట్లు లేదా లైసెన్స్‌లు సరిచూడకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వం గ్యాస్ సరఫరాపై కఠిన నియమాలు పెట్టినా, ఏజెన్సీలు వాటిని పట్టించుకోవడం లేదు. ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు" అని బాధిత ప్రాంత ప్రజలు ఆరోపించారు.

**జనసంచారం ఎక్కువ %–% ప్రమాదం తూటిలో తప్పింది**

పేలుడు జరిగిన ప్రదేశం ప్రధాన రహదారి సమీపంలో ఉండడంతో క్షణాల్లోనే అక్కడ జనసంచారం పెరిగిపోయింది. షాప్ సమీపంలో చిన్న వ్యాపారులు, రోడ్ సైడ్ హెూటళ్లు, టీ స్టాళ్లు ఉన్నందున ఒక్కసారిగా గ్యాస్ పేలుడు పెద్ద నష్టం మిగిలించేదని స్థానికులు తెలిపారు. "చిన్న ప్రమాదమే ఇలా ఉంటే, పెద్ద సిలిండర్ పేలుంటే కారంపూడి అర్థం అయ్యేది కాదు" అని ఒక స్థానికులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

**"అనుమతులేని షాపులను మూసివేయాలి" ప్రజల డిమాండ్**

ప్రజలు స్పష్టంగా డిమాండ్ చేస్తున్నారు

లైసెన్స్ లేకుండా గ్యాస్ వాడుతున్న వెల్డింగ్ షాపులను వెంటనే



మూసివేయాలి. గ్యాస్ ఏజెన్సీలపై విచారణ జరిపి, సరైన నిబంధనలు ఉల్లంఘించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మండలంలో గ్యాస్ సరఫరా మరియు నిల్వ సదుపాయాలపై ప్రత్యేక తనిఖీ బృందాన్ని ఏర్పాటు చేయాలి

**పేలుడు పై విచారణ జరపాలని ప్రజల డిమాండ్**

ఈ ఘటనపై అధికారులు కేవలం దృష్టి సారించడమే కాకుండా, సంఘటన వెనుక ఉన్న నిర్లక్ష్యాన్ని బయటపెట్టాలని ప్రజలు కోరుతున్నారు. "ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ముందు చర్యలు తీసుకోవాలి. తరువాత విచారణలు ఎవరికి ఉపయోగం ఉండవు" అని స్థానికులు తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు. కారంపూడి పేలుడు ఒక్క చిన్న సంఘటన కాదు ు అది అధికార వ్యవస్థలో ఉన్న నిర్లక్ష్యానికి బహిరంగ సాక్ష్యం. గ్యాస్ ఏజెన్సీలు, సివిల్ సప్లైస్, రెవెన్యూ శాఖలు కలసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకపోతే, మరిన్ని ప్రాణ నష్టాలు తప్పవని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**డైనమిక్,నల్లగొండ బ్యూరో** రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి సహక రించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం ఆమె కనగల్ మండలం, దోరేపల్లి లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దోరేపల్లి కొనుగోలు కేంద్రానికి పెద్ద మొత్తంలో దాన్యం వచ్చేందుకు అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రానికి విశాలమైన స్థలాన్ని చూడాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు వారి కళ్ళంలోనే ధాన్యాన్ని ఆరబెట్టి ఎలాంటి తాలు, తరుగు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, తద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని కోరారు. రైతులు అకాల వర్షాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వర్ష సూచన ఉన్నందున ప్రతిరోజు ధాన్యంపై టార్పాలిన్ లు కప్పి ఉంచాలని తెలిపారు. తగినంత తేమశాతం వచ్చిన తర్వాతనే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్వాహకులు ప్రతిరోజు తేమ శాతం వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే సీరియల్ నెంబర్ ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని, తేమ ఎక్కువగా లేకుండా ధాన్యాన్ని కొనాలని నిర్వాహకులకు సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, తహసిల్దార్ పద్మ తదితరులు ఉన్నారు.

## నేరేడుచర్లలో పేకాట అడ్డాగా మారిన ధాన్యం కమిషన్ ఆఫీస్ - ఎస్సై ఏ. రవీందర్

**డైనమిక్,నేరేడుచర్ల** నేరేడుచర్ల పట్టణంలోని జాన్ పహాడ్ రోడ్‌లో ఉన్న ఒక ధాన్యం కమిషన్ ఆఫీస్‌లో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. సోమవారం రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో నమ్మదగిన సమాచారంపై నేరేడుచర్ల ఎస్సై ఏ. రవీందర్ తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. ఎస్ ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం బహార్ కూలీలు పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి ?20,940 నగదు మరియు 2 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఎస్సై రవీందర్ చర్యను ప్రజలు ప్రశంసిస్తున్నారు. పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం



**మఠంపల్లి, అక్టోబర్ 14, డైనమిక్** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు మంగళవారం శ్రీ స్వామి వారికి ప్రాతఃకాలమున నిత్యాభిషేకములు, నిత్య హెూమములు జరిగినవి. తదుపరి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు , పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కల్యాణంలో పీటలపై పాల్గొన్న దంపతులు సిహెచ్ వేణు వారలు పాల్గొన్నారు. ఈరోజు దేవాలయం నిత్య అన్నదానంలో 110 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.

## మంత్రిఉత్తమ్ ను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సక్రునాయక్



**మఠంపల్లి అక్టోబర్ 14, డైనమిక్ న్యూస్** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం కొత్త దొనబండతండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాలోతు సక్రు నాయక్ మంగళవారం హైదరాబాద్ లో రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి మండలంలో పార్టీ ఎదుగుదల, సంస్థగత ఎన్నికల అంశం పై చర్చించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట అల్లిపురం మాజీ సర్పంచ్ బోగాల పిచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

## మహిళలపై బొల్లా అనుచిత వ్యాఖ్యలు.. తెలుగు మహిళల నిరసన

బొల్లాపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు

మహిళాలోకం కన్నీరు పెట్టేలా చేసిన బొల్లా బహిరంగ క్షమాపణకు డిమాండ్



**డైనమిక్,వినుకొండ** ఆడవాళ్లంతా తాగుబోతులు అంటూ మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుపై తెలుగు మహిళలు, జనసేన వీర మహిళలు, బీజేపీ మహిళా మోర్చా నాయకులు, మహిళా సంఘాలు కన్నెర్రజేశారు. ఈ మేరకు బొల్లా బ్రహ్మనాయుడుపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వినుకొండ స్తూపం సెంటర్ లో మానవహారంగా ఏర్పడి తెలుగు మహిళలు, మహిళా సంఘాల ప్రతినిధులు నిరసన వ్యక్తం చేశారు. బొల్లా బ్రహ్మనాయుడు ఫ్లెక్సీకి చెప్పుల దండ వేశారు. అనంతరం స్తూపం సెంటర్ నుంచి పట్టణ పోలీస్ స్టేషన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. బొల్లా బ్రహ్మనాయుడుకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించి పెద్దఎత్తున నినదించారు. మహిళల గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన బొల్లాను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ వినుకొండ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ కు తెలుగు మహిళలు, మహిళా సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. అవమానకరంగా మాట్లాడి మహిళా లోకం కన్నీరు పెట్టేలా చేసిన బొల్లా బహిరంగ క్షమాపణ చెప్పాలని, అనుచిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ షకీలా, తెలుగు మహిళలు, జనసేన వీర మహిళలు, బీజేపీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో జిల్లా వ్యాప్తంగా పెద్ద పోలీస్ తనిఖీలు

జిల్లా వ్యాప్తంగా నాఖాభంది




**డైనమిక్,సూర్యాపేట బ్యూరో** సూర్యాపేట జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాలు, పాత నేరస్తుల కదలికలు, అంతర్రాష్ట్ర మరియు అంతర్‌జిల్లా ముఠాల కదలికలను నిరోధించడంలో భాగంగా ఈ రోజు 23 ప్రాంతాల్లో ఏకకాలంలో పోలీస్ నాఖాభంది నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా ప్రజలకు మెరుగైన భద్రతను కల్పించడమే లక్ష్యంగా ఉంది.

**నాఖ్యాబంది తనిఖీలు**

జిల్లా కేంద్రంలో ఖమ్మం రోడ్డు అమ్మ గార్డెన్ వద్ద నిర్వహించిన నాఖాబంది తనిఖీలను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ప్రత్యేక డ్రైవ్‌లో వాహనాల తనిఖీలు, ప్రయాణిస్తున్న వ్యక్తుల క్షుణ్ణ పరిశీలనలు, అక్రమ రవాణాలను అరికట్టడం వంటి చర్యలు చేపట్టబడ్డాయి.

**అక్రమ కార్యకలాపాల నిరోధం**

జిల్లాలోకి అసాంఘికులు, దోపిడీ, దొంగలు ప్రవేశించకుండా కఠినమైన తనిఖీలు నిర్వహించబడ్డాయి. పశువుల అక్రమ రవాణా, పిడిఎస్ బియ్యం, ఇసుక వంటి ఉత్పత్తుల అక్రమ రవాణాను అరికట్టే చర్యలు తీసుకున్నట్టు అధికారులు తెలిపారు.

**అనుమానితుల తనిఖీలు**

అనుమానితులపై ఫింగర్‌ప్రింట్ డివైస్ ద్వారా వేలిముద్రలు సేకరించి, నేరాల నిర్ధారణకు ఉపయోగించబడింది.కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐ వెంకటయ్య, ఎస్సైలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యలు పరిష్కరించే వరకు అధికార కాంగ్రెస్ పార్టీపై పోరాటం కొనసాగుతుంది

జూబ్లీహిల్స్ స్వతంత్ర అభ్యర్థి సపావట్ సుమన్ నాయక్ ఓయు జెసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు




**డైనమిక్,హుజుర్ నగర్ ఇంచార్జ్,** తెలంగాణ రాష్ట్రంలో సుమారు 40 లక్షల జనాభా ఉన్నటువంటి సింగిల్ లార్జెస్ట్ కమ్యూనిటీ అయిన లంబాడాలకు మంత్రి పదవి ఇవ్వాలని జూబ్లీహిల్స్ స్వతంత్ర అభ్యర్థి సుమన్ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సమస్యలైన గుర్రంబోడు గిరిజన రైతులకు పట్టాలు, అదేవిధంగా గుర్రంపోడు గిరిజన రైతులపై లగచర్ల గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తామని స్వతంత్ర అభ్యర్థి సుమన్ నాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నామినేషన్ ప్రక్రియ పూర్తయ్యేలోపు సీఎం రేవంత్ రెడ్డి గారు పై విషయాలపై స్పందించకుంటే కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి విశ్వప్రయత్నం చేస్తామని లంబాడ జాతిని ఐక్యం చేస్తామని సుమన్ నాయక్ చెప్పారు. తక్షణం లంబాడీలకు హోం శాఖ మంత్రి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కేంద్ర పెద్దలైన మల్లికార్జున్ కార్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీకి కూడా తమ వినతి పత్రాలను అందజేస్తామని తెలియజేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ హై కమాండ్ లంబాడీలకు మంత్రి పదవి ఇచ్చే విషయంలో తొందరగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పత్తి రైతులకు KAPAS KISAN APP అవగాహన: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ పవార్ ఆదేశాలు




**డైనమిక్,సూర్యాపేట బ్యూరో** కనీస మద్దతు ధరలు, పత్తి నాణ్యత ప్రమాణాలు మరియు %ఖూస్రూూ ఖ×ూాచీ`ూస్రూ% పై రైతులకు అవగాహన కల్పించడానికి జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు %ఖూస్రూూ ఖ×ూాచీ`ూస్రూ% లో స్లాట్ బుక్ చేసుకునే ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు సంబంధిత ఏఈఓలు పూర్తిగా మార్గదర్శనం ఇవ్వాలని, అలాగే ధాన్యం కొనుగోలుకు సంబంధించి అన్ని కేంద్రాలకు తగిన ఎక్విప్‌మెంట్ (పరికరాలు) సమకూర్చాలని ఆదేశించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, డిఏఓ శ్రీధర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, మార్కెటింగ్ కమిటీ సహాయ కార్యదర్శి ఎం. వెంకట్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ దామోదర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్తగా టార్పాలిన్ లు కప్పి ఉంచాలి :జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**డైనమిక్,నల్లగొండ బ్యూరో** వర్షసూచనను దృష్టిలో ఉంచుకొని రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్తగా టార్పాలిన్ లు కప్పి ఉంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.మంగళవారం ఆమె నల్గొండ జిల్లా ,చిట్యాల మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.అకాల వర్షం వల్ల వర్షానికి తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలని ,ఉదయం ధాన్యాన్ని ఆరబెట్టాలని రైతులకు సూచించారు. సరైన తేమ వచ్చిన తర్వాత స్థానిక శాసనసభ్యుల సారథ్యంలో ధాన్యం కొనుగోలును ప్రారంభించడం జరుగుతుందని ఆమె తెలిపారు. రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చినట్లయితే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందవచ్చని అన్నారు. ఇందుకుగాను రైతులు ధాన్యం ఎక్కువ తేమ లేకుండా, 17% తేమ మించకుండా తాలు, తరుగు వంటివి లేకుండా ధాన్యాన్ని తూర్పారబట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, డి.ఎస్.ఓ వెంకటేష్ ,మార్కెటింగ్ ఏ డి ఛాయా దేవి ,ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

# గూగుల్‌తో ఒప్పందం.. సువర్ణ అధ్యాయం

ఇదొక చారిత్రాత్మకమైన ఘటన...

సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ దార్శనికతకు నిదర్శనం...

ఇక ఐటీ చూపు విశాఖ వైపే...

గూగుల్ ఒప్పందంపై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహమ్మద్...



**డైనమిక్,గుంటూరు** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ దార్శనికతకు, విజనరీకి నిదర్శనం గూగుల్ తో ఒప్పందమని, ఇది ఏపీ చరిత్రలో సువర్ణ అధ్యాయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ నసీర్ అహమ్మద్ అన్నారు. గూగుల్ సంస్థ విశాఖపట్నంలో సబ్-సీ కేబుల్ ల్యాండింగ్ సెంటర్‌కు ఏపీతో ఒప్పందం కుదిరిన నేపథ్యంలో మంగళవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. దేశంలోనే తొలి ఏఐ హబ్ ను విశాఖలో ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమని చెప్పారు. దేశంలోనే 15 బిలియన్ డాలర్ల పారిశ్రామిక ఒప్పందం జరగడం ఇదే ప్రథమమని తెలిపారు. ఈ డేటా సెంటర్ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 1.88 లక్షల ఉద్యోగాలు రానున్నామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా పాలన సాగుతోందని స్పష్టం చేశారు. డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవడమే కాకుండా విద్యా, వైద్య రంగాలు బలపడనున్నాయని తెలిపారు. గతంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో హైటెక్ సిటీ నిర్మాణం జరిగిందని, ఇది రాష్ట్ర భవితకు గేమ్ ఛేంజర్ అయ్యిందని, ఇప్పుడు ఏపీలో నెలకొల్పనున్న ఏఐ సెంటర్ మళ్లీ గేమ్ ఛేంజర్ గా మారుతుందని పేర్కొన్నారు. సబ్ సీ సెంటర్ ను అంతర్జాతీయ సంస్థలకు అనుసంధానం చేయడం ద్వారా విశాఖపట్నానికి మంచి పేరు రానుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా 2028-32 నుంచి రాష్ట్ర స్థూల ఉత్పత్తికి ఏటా 10,518 కోట్లు సమకూరుతుందన్నారు. దేశంలో వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా స్వర్ణాంధ్ర విజన్ -2047కు సాధనే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ముందడుగు వేసిందని తెలిపారు.

# పల్నాడును గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దండి

**కలెక్టర్ కృతిక శుక్లా...**




**డైనమిక్ ,నరసరావుపేట** పల్నాడును గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో ఎస్పీ కృష్ణారావు తో కలిసి మాదకద్రవ్య నివారణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో, కళాశాలలో ఈగల్ టీం లను ఏర్పాటు చేసి మాదక ద్రవ్య వినియోగం వలన కలిగే నష్టాలను గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నిషేధిత మాదకద్రవ్యాల వినియోగం, అమ్మకాలపై కేసులు నమోదు చేయాలన్నారు. పాఠశాలల్లో డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. అన్ని శాఖలు పోలీస్ శాఖకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. . మున్సిపల్ కమిషనర్లు,మండల పరిషత్ అధికారులు వారి ప్రాంతాల్లో సమస్యాత్మక ప్రదేశాలు గుర్తించి వాటిలో గల పాత భవనాలు ఉండకుండా చూడాలన్నారు. అక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటాయని అన్నారు. వాటిని అరికట్టాలని అన్నారు. ఆ ప్రదేశాలలో సీసీ కెమెరాలు, లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో అటువంటి సమస్యాత్మక ప్రదేశాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ సమస్యాత్మక ప్రదేశాల్లో ఉన్నటువంటి భవనాలు ప్రైవేటు వ్యక్తులకు సంబంధించినవయితే వారికి నోటీసులు ఇచ్చి వాటిని ఉపయోగంలోనికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వంకు సంబంధించినవి అయితే వాటిని వెంటనే తొలగించాలన్నారు. పోలీస్ శాఖ వారు పాఠశాలలకు, కళాశాలకు, వసతి గృహాల కు వెళ్ళి విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించాలన్నారు.

**ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ.....**

జిల్లా వ్యాప్తంగా గుర్తించిన గంజాయి హాట్‌స్పాట్‌లపై పోలీసులు నిఘా ఏర్పాటు చేసినట్లు,మాదక ద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల్లో ఉన్న అనుమానిత వ్యక్తుల నివాస ప్రాంతాలను అధికారులు తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో అసంపూర్తిగా నిర్మించిన భవనాలు, ఖాళీగా వదిలివేసిన భవనాలలో కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు. పిట్ ఎన్.డి.పి.ఎస్ చట్టం కింద ఎక్కువ సంఖ్యలో కేసులు నమోదై, ఎక్కువ మొత్తంలో గంజాయి సరఫరా చేస్తూ లేదా అమ్ముతూ దొరికిన వారి ఆస్తులు జప్తు చేస్తామన్నారు. మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు స్కూళ్లస్థాయి నుండి విశ్వవిద్యాలయాల వరకు అన్ని విద్యా సంస్థలలో ఈగిల్ క్లబ్‌లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. డీ-అడిక్షన్ సెంటర్లు, పునరావాస సహాయం కోసం అవుట్‌రీచ్ ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. ఏరియా హాస్పిటల్ నందు ఉన్న డీ-అడిక్షన్ సెంటర్, కొత్తగా ఏర్పాటైన డీ-అడిక్షన్ సెంటర్ నందు అవసరమైన సిబ్బందిని నియమించాలని డీఎంహెచ్ఓ ను కోరారు. మాత జ్ఞానమ్మ డీ-అడిక్షన్ సెంటర్ ను సైకియాట్రిస్ట్ గారు నెలకు రెండు సార్లు విజిట్ చేయాలన్నారు. మాదక ద్రవ్య దుర్వినియోగ నిర్మూలన లో బాధ్యతాయుతమైన అన్ని శాఖల సమన్వయంతో చురుకుగా పాల్గొనాలన్నారు. మాదక ద్రవ్యాల పై అవగాహన ఇంటర్ - డిపార్ట్‌మెంటల్ సహకారంతో వీలైనన్ని ఎక్కువ అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థులు మరియు ప్రజలలో మాదక ద్రవ్యాల వలన కలిగే నష్టాలపై చైతన్యం కలిగించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ ,జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు,డి.ఈ.ఓ జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమాదికారి .జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ ,ఈగల్ సెల్ ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో టిడ్కో గృహాసముదాయం వద్ద రెండవ వాటర్ ప్లాంట్లు ప్రారంభం

మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన స్థానిక నాయకులు...

దివీస్ లేబరేటరీస్ సంస్థ సహకారంతో టిడ్కో గృహాసముదాయం వద్ద వాటర్ ప్లాంట్ ఏర్పాటు...

దివీస్ లాబొరేటరీస్ సంస్థకు, మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన టిడ్కో నివాసితులు...

**డైనమిక్,మంగళగిరి** రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో దివీస్ లాబొరేటరీస్ సహకారంతో మంగళగిరి పట్టణం టిడ్కో గృహాసముదాయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రెండవ రక్షిత మంచినీటి ప్లాంట్లను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక నాయకులు మంగళవారం ప్రారంభించారు. రక్షిత మంచినీటి ప్లాంట్?లను ఏర్పాటు చేసిన దివీస్ లాబొరేటరీస్ వారిని, అందుకు కృషి చేసిన మంత్రి లోకేష్‌కు టిడ్కో నివాసితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ దివీస్ లాబొరేటరీస్ లిమిటెడ్ వారి ఆర్థిక సహకారంతో మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 30కి పైగా మంచినీటి ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కొక్క ప్లాంట్ రూ 16 లక్షల రూపాయల వ్యయంతో అత్యధునాతన మంచినీటి ప్లాంట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రోజుకు 20 గంటల పాటు ప్లాంట్ పనిచేస్తుందని, గంటకు వేయి లీటర్ల నీటిని ప్యూర్‌పై చేస్తుందన్నారు. ఈ సందర్భంగా దివీస్ లాబొరేటరీస్ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశ్యంతో మంత్రి నారా లోకేష్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడే జలధార పేరుతో నియోజకవర్గంలో పలు చోట్ల రక్షిత మంచినీటి ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న మంత్రి నారా లోకేష్ తక్షణమే పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, స్వచ్ఛాంధ్ర మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి, మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, పందేటి తిరుపతయ్య, ఆకురాతి నాగేంద్రం, బూదాటి శ్రీనివాసరావు, ఇండ్ల రజిని, షేక్ సుభాని (గల్ఫ్), షేక్ అన్వర్, వంగర సదాశివరావు, పఠాన్ రియాజ్ ఖాన్, చింతక్రింది వెంకటేశ్వరరావు, కటకం కల్యాణ చక్రవర్తి, పొదిలి హరిబాబు, ఉప్పు మహేష్, అవ్వారు సుబ్బారావు, గంజి పూర్ణ, కేసనం సాయి భావన, గంజి శివసుధ, చెన్నపట్నం సత్యా సింగ్, సలా లీలావతి, దండే శ్రీ లక్ష్మి, షేక్ నీలోఫర్, దివి జయశ్రీ, గంగాధర్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నరసరావుపేటలో మెప్మా ఆధ్వర్యంలో తాత్కాలిక షాపుల నిర్మాణానికి స్థలాల పరిశీలన...

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు...**



**డైనమిక్,నరసరావుపేట** ఏపీ లో పట్టణ పేదల పేదరిక నిర్మూలనకు కీలక పాత్ర పోషిస్తున్న మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పవర్టీ ఇన్ మ్యూనిసిపల్ ఏరియాస్ (మెప్మా) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల (గ్రూపులు) ఉత్పత్తుల మార్కెటింగ్‌కు తాత్కాలిక షాపుల నిర్మాణానికి మంగళవారం మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని ప్లాట్‌ఫారమ్‌లకు సంబంధించిన స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 2007లో స్థాపించబడిన ఈ సంస్థ రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థల్లో (అల్బీలు) స్వయం స్థిరమైన సంస్థలను ప్రోత్సహించడం, బలోపేతం చేయడం మరియు సంరక్షించడం ద్వారా పట్టణ పేదల ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహిస్తోంది.

పట్టణంలోని ఆరు ముఖ్య ప్రాంతాలను – ముఖ్యంగా రహదారి రోడ్ మార్జిన్‌లు, వాణిజ్య కేంద్రాల సమీపంలో ఉన్న ప్రదేశాలు – పరిశీలించిన ఈ బృందం, వ్యాపారానికి అనువున్న ప్లాట్‌ఫారమ్‌ల నిర్మాణానికి అనుకూలతను అంచనా వేసింది. ఈ ప్లాట్‌ఫారమ్‌ల నిర్మాణం, మెప్మా సభ్యులకు అప్పందుకోవడం నరసరావుపేట మున్సిపాలిటీ బాధ్యతగా ఉందని, ఇక్కడ మెప్మా ఐరన్ కంటైనర్లు, మోడ్యులర్ వెండింగ్ యూనిట్ల వంటి తాత్కాలిక షాపులను ఏర్పాటు చేస్తారని అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఇలాంటి మోడ్యులర్ వెండింగ్ మార్కెట్లకు రూ. 26.10 కోట్లు కేటాయించబడినట్టు తెలిపారు. 580 షాపులకు సంబంధించిన ప్రాజెక్టులు గ్రూపుల బ్యాంకు రుణాలు, మెప్మా మద్దతు మరియు మున్సిపల్ నిధుల ద్వారా అమలు చేస్తున్నారని తెలిపారు..

ఈ తాత్కాలిక షాపుల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని 2.74 లక్షల గ్రూపులకు చెందిన 22.62 లక్ష మంది మహిళలు తమ ఉత్పత్తులను – హస్తకళలు, ఆహార పదార్థాలు, వ్యవసాయ ఉత్పత్తులు వంటివి – మార్కెటింగ్ చేసుకోవచ్చని అన్నారు., ఇది మెప్మా కార్యక్రమాల్లో భాగంగా 123 అల్బీల్లో అమలవుతోందని తెలిపారు. “మెప్మా ద్వారా ఏర్పాటు చేసే ఈ తాత్కాలిక షాపులు స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక స్వావలంబనకు మార్గం సుగమం చేస్తాయని అన్నారు. నరసరావుపేట పట్టణంలోని ఆరు ప్రాంతాల్లో ఈ స్థలాలు ఎంపిక చేసిన తర్వాత, రోడ్ మార్జిన్‌లలో ప్లాట్‌ఫారమ్‌లు నిర్మించి, మెప్మా సభ్యులకు అప్పందుకుంటామన్నారు. ఐరన్ కంటైనర్లు, మోడ్యులర్ యూనిట్లతో తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసి, గ్రూపులు తమ ప్రొడక్టులను విక్రయించుకోవడానికి అవకాశం కల్పిస్తామున్నారు. ఇది మా నియోజకవర్గంలోని గ్రూపుల మహిళల ఆర్థిక ఎదుగుదలకు కీలకమైనదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22.62 లక్ష మంది మహిళలు ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రతి నెలా సగటున రూ. 5,000 నుంచి రూ. 15,000 వరకు అదనపు ఆదాయం సంపాదిస్తున్నారు” అని ఎమ్మెల్యే అన్నారు.

మెప్మా కార్యక్రమాలు డెయ్-నల్మ్ (డెవలప్మెంట్ ఆఫ్ వుమెన్ అండ్ చైల్డ్రన్ ఇన్ అర్బన్ ఏరియాస్) కింద రాష్ట్రంలో పట్టణ మహిళల సాధికారతకు ముఖ్యమైనవి. ఇటీవల మెప్మా, ఓఎన్‌డీసీ, మైస్టోర్, హోమ్‌ట్రయాంగిల్ వంటి ఈ-కామర్స్ భాగస్వాములతో ఎమ్ఓయూలు కుదుర్చుకుని గ్రూపుల ఉత్పత్తులకు ఆన్‌లైన్ మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తోంది. అలాగే, రాపిడో వంటి ఆప్‌లతో భాగస్వామ్యం ద్వారా 1,000 మంది మహిళలకు డ్రైవర్ ఉద్యోగాలు కల్పించారు. ఈ వంటి మార్కెటింగ్ ప్లాట్‌ఫారమ్‌లు గ్రూపుల ఆదాయాన్ని గణనీయంగా పెంచుతున్నాయని, పట్టణాల్లో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లు త్వరలోనే ఏడు నగరాల్లో ఏర్పాటు అవుతాయని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా నరసరావుపేట పట్టణంలోని గ్రూపులు తమ ఉత్పత్తులకు మార్కెట్ లభించడంతో ఆర్థికంగా బలపడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ అధికారులు, మెప్మా సిబ్బంది, స్థానిక గ్రూపు ప్రతినిధులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో బీసీల రాస్తారోకో

## బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



**డైనమిక్,మిర్యాలగూడ** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై కోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ మిర్యాలగూడలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం ఎదుట రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ బీసీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేటికీ మోసం చేస్తూనే ఉన్నాయి. బీసీలపై ఎన్నికల సమయంలో మాత్రమే కపట ప్రేమలు చూపించి బీసీల ఓట్లు దండుకుంటున్నారే తప్ప బీసీలకు రాజ్యాంగపరంగా దక్కవలసినటువంటి రిజర్వేషన్లకు ఏ రాజకీయ పార్టీ కూడా ముందుకు రాకపోవడం బాధాకరం బీసీలకు మద్దతుగా ప్రతి రాజకీయ పార్టీ ఉద్యమానికి సిద్ధం కాకపోతే ప్రతి రాజకీయ పార్టీ కార్యాలయం ఎదుట బీసీలు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ప్రతి రాజకీయ పార్టీలో ఉన్నటువంటి బీసీలు కుల సంఘాలు ఉద్యమానికి ముందుకు రావాలని ఆయన కోరారు జరిగే బీసీల ఉద్యమం తోనే భవిష్యత్తు రాజకీయాలు ఉంటాయి కాబట్టి బీసీ లందరూ సంఘటితంగా ముందుకు వచ్చి తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలు రాజ్యం ఏలుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పోల గాని వెంకటేష్, జట్కా నాగేశ్వరరావు, ఎర్రబెల్లి గంగాధర్, పట్టేటి రమేష్, వీరస్వామి, శంకర్, శ్యామ్, సురేష్, ఉపేందర్, నవీన్, సిద్ధం రాజు తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేటలో డీసీసీ బ్యాంకర్ల సమావేశం






**డైనమిక్,సూర్యాపేట బ్యూరో** 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన డీసీసీ బ్యాంకర్ల మొదటి త్రైమాసిక సమావేశం మంగళవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించబడింది. సమావేశానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చైర్మన్‌గా, ప్రధాన బ్యాంకు మేనేజర్ వెంకట నాగ ప్రసాద్ వ్యవహరించేశారు.

**వ్యవసాయ రుణాల్లో ప్రగతి**

ఏప్రిల్ 2025 నుండి జూన్ 2025 వరకు వ్యవసాయ రుణాల వార్షిక లక్ష్యం 3915.15 కోట్లు ఉండగా, మొదటి మూడు నెలల్లో 1138.49 కోట్లు ప్రజలకు అందించి 29.08 శాతం వృద్ధి సాధించబడింది. దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలలో 2979.48 కోట్లు లక్ష్యంగా పెట్టి, 1097.63 కోట్లు అందించడం ద్వారా 36.59 శాతం వృద్ధి నమోదు అయింది.

**ప్రాధాన్యత రంగాల రుణాలు**

ప్రాధాన్యత రంగాల్లో 9723.13 కోట్లు లక్ష్యంగా పెట్టిన పరిస్థితిలో, మొదటి మూడు నెలల్లో 2871.33 కోట్లు ప్రజలకు అందించి 29.53 శాతం వృద్ధి సాధించబడింది. మొత్తం వ్యవసాయ రుణాల వార్షిక లక్ష్యం 6914.63 కోట్లు పెట్టిన సందర్భంలో, 2236.12 కోట్లు జారీ చేయడం ద్వారా 32.34 శాతం వృద్ధి సాధించబడింది.

**ఇతర రంగాల్లో ప్రగతి**

ఇతర ప్రాధాన్యత రంగాల్లో 2196.61 కోట్లు లక్ష్యంగా పెట్టి, మొదటి త్రైమాసికంలో 971.95 కోట్లు జారీ చేయడం ద్వారా 44.25 శాతం వృద్ధి సాధించబడింది. మొత్తం జిల్లా ప్రణాళికలో 11919.74 కోట్లు లక్ష్యంగా పెట్టిన సందర్భంలో, 3843.28 కోట్లు జారీ చేయడం ద్వారా 32.24 శాతం వృద్ధి సాధించబడింది.

**సభలో హాజరైనవారు**

సభలో ఆర్బీఐ అధికారిణి గోమతి, నాబార్డ్ జిల్లా మేనేజర్ రవీంద్ర నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి సీతారం నాయక్, సంక్షేమ అధికారులు శంకర్, శ్రీనివాస్ నరసింహారావు మరియు జిల్లాలోని రీజినల్ బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు శాసనసభ్యులు దళిత సంఘాలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి: మాల మహానాడు డిమాండ్




**డైనమిక్, వినుకొండ** ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు దళిత సంఘాలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని మాల మహానాడు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కొండ్రు విజయకుమార్ డిమాండ్ చేశారు.

మంగళవారం పల్నాడు జిల్లా వినుకొండ మాల మహానాడు నియోజకవర్గ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు రాయని చిన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండ్రు విజయకుమార్ మాట్లాడుతూ... గుంటూరు మండలం తురకపాలెంలో మరణించిన 28 మంది మాలల కుటుంబాలకు చెక్కులు పంపిణీ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు దళిత సంఘాలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు దారుణమన్నారు. జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ పై ఎమ్మెల్యే అనుచరులు అవాకులు చవాకులు పేలితే మాల మహానాడు రాష్ట్ర వ్యాప్త కమిటీ చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. తురకపాలెం బాధితులకు మాల మహానాడు అండగా ఉండి, వారి అకౌంట్లలో డబ్బులు పడేంత వరకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ గారి ద్వారా బాధితులను ఆదుకోవడం జరిగిందని తెలిపారు. అయితే, ఎమ్మెల్యే కేవలం మాలలను అనగదొక్కే ప్రక్రియలో వ్యవహరించి, సంఘాలను కించపరిచే విధంగా మాట్లాడారని విజయకుమార్ ఆరోపించారు. తాను చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోకపోగా, వారి అనుచరుల చేత మాట్లాడించడం దారుణమని ఆయన పేర్కొన్నారు. మాల మహానాడు కమిటీ రెండు తెలుగు రాష్ట్రాల్లో జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ నాయకత్వంలో నిస్వార్థంగా, నిజాయితీగా కేవలం మాలలకు మాత్రమే కాక పేద బడుగు బలహీన వర్గాల పక్షాన పనిచేస్తుందని ఆయన గర్వంగా చెప్పారు. తప్పుడు వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే తక్షణమే వాటిని వెనక్కి తీసుకోవాలని కొండ్రు విజయకుమార్ హెచ్చరించారు. ఈ సమావేశంలో మాల మహానాడు పలనాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిపూడి ఏసురత్నం, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బేతం దేవానంద్, ఈపూర్ మండల అధ్యక్షులు పెనుమాల వెంకట్రావు, పట్టణ కోశాధికారి పెనుమాల రమేష్, ప్రచార కార్యదర్శి మేకల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## విత్తన డీలర్ల తో అధికారుల సమావేశం...



**డైనమిక్,నరసరావుపేట** జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో నరసరావుపేట మండల విత్తన డీలర్లతో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ ఎం జగ్గారావు మొక్కజొన్న విత్తనాల లభ్యత గురించి మంగళ వారం సమావేశం నిర్వహించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి విత్తన స్టాక్ రిపోర్టు అందజేయాలని, రైతుకు ఇచ్చే బిల్లు మీద తప్పనిసరిగా లాట్ నెంబర్ వేయాలని తెలియజేశారు. నాణ్యమైన విత్తనాలను రైతులకు అందజేయాలని, విత్తన చట్టానికి లోబడి ప్రతి డీలరు వ్యాపారం నిర్వహించాలని తెలియజేశారు. అధిక ధరలకు విక్రయించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకొని బడతాయని డీలర్లను హెచ్చరించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ వి హనుమంతరావు, నరసరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ కె.వి శ్రీనివాసరావు, నరసరావుపేట మండల వ్యవసాయ అధికారి ఐ.శాంతి, నరసరావుపేట మండల విత్తన డీలర్లు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పర్యవేక్షణ అవసరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**డైనమిక్,సూర్యాపేట బ్యూరో** జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూర్యాపేటలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్య, భోజనం, ఆరోగ్యం మరియు ఇతర మౌలిక సౌకర్యాలపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో సూచనలు

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎస్ సీ, ఎస్ టి, మైనారిటీ, వృద్ధులు మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత విద్యా, సంక్షేమ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారం

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా, పాఠశాల యాజమాన్యంతో సమన్వయం చేసి సమస్యలను పరిష్కరించాలని, ప్రతి ఎంపికైన విద్యార్థి పాఠశాలల్లో నిరంతరం విద్యాబోధన పొందేలా చూడమని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వ దృష్టి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బెస్ట్ అవైలబుల్ పాఠశాలల యాజమాన్యాన్ని విద్యార్థుల పట్ల సామాజిక బాధ్యతతో ముందడుగు వేయాలని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్లకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ టి సంక్షేమ అధికారి శంకర్, ఎస్ సీ సంక్షేమ అధికారి దయానంద రాణి, జిల్లా ఎడ్యుకేషన్ అధికారి ఆశోక్ పాల్గొన్నారు.